Ramakathasaram



By Sujatha

రామకథాసారం



వందనమయ్య శ్రీభద్రాద్రి రామయ్య

భక్తితో సుజాత

రామకథ పలుకుమాయని ।
ప్రియసఖి స్ఫూర్తినీయ ప్రభుకృపకలుగన్ ॥
వ్రాయుటకు యత్నము చేసితి।
క్షమింపుడు విజ్ఞులార నా దోషములన్ ॥

Rama katha palukumaayani।
Priya sakhi spoorthineeya prabhu krupa kalugan॥
Vrayutaku yatnamu chesithi।
Kshamimpudu vighnulara na doshamulan ॥

With the divine grace of lord Rama and the encouragement given to me by my sister, I have attempted this endeavour. Please forgive me for the mistakes I might have made

బోయను కవిగా మలచగ ।
జగతికందించె మౌని రామాయణమున్ ॥
నిశ్చలమైన మనసుతో ।
రామకథను వినగ శక్తినివ్వుము రామా

Bōyanu kavigā malacaga ।
jagatikandin̄ce mauni rāmāyaṇamun ॥
niścalamaina manasuto ।
rāmakathanu vinaga śaktinivvumu rāmā ॥

Oh Rama! Your generosity has turned an uneducated tribal into Valmiki, who wrote the great Ramayana. Please give us the strength to listen to Ramayana with full concentration.

భక్తుడు పోతన వేడగ ।
పలికించితివి వాక్కున భాగవతమున్ ॥
మానోటను నీ నామము ।
పలికింపగ శ్రీరామ నిను వేడెద రమ్ము ॥

Bhaktuḍu pōtana vēḍaga ।
palikin̄citivi vākkuna bhāgavatamun ॥
mānōṭanu nī nāmamu ।
palikimpaga śrīrāma ninu vēḍeda ram'mu ॥

Devotion to you has given Potana inspiration to write Bhagavatham (the story of Mahavishnu) in telugu. We are ignorant and simple people. I pray to you Rama, please make us take your name with out fail for the rest of our lives.

నీదు నామ కీర్తన మరువక ।
పాడెను త్యాగరాజవరుడు సంకీర్తనముల్ ॥
నీ నామము గానముసేయగ ।
గళమునివ్వ రామచంద్ర వినుతించెద రమ్ము॥

Nīdu nāma kīrtana maruvaka ।
pāḍenu tyāgarājavaruḍu sanṅkīrtanamul ॥
nīnāmamu gānamusēyaga ।
gaḷamunivva rāmacandra vinutin̄ceda ram'mu ॥

Thyagaraja has sung your praises Rama, writing sankirthanams every day of his life. Please give me voice to sing your praises.

చెరయందుంచిన విడువక ।
ముక్తి పొందె నీ భజన చేసి గోపవిభుండు ॥
పదముల పాడెడి యోగ్యత ।
మాకునిడ వేగ రమ్ము ఇనకుల తిలకా॥

Cerayanduñcina viḍuvaka ।
mukti ponde nī bhajana cēsi gōpavibhuṇḍu ॥
padamula pāḍeḍi yōgyata ।
mākuniḍa vēga ram'mu inakula tilakā॥

Even though he was imprisoned and tortured Goppanna wrote and sang your Bhajans. Rama please make us deserving of singing those bhajans.

నీ శుభచరితా రచనము ।
నీ నామ సంకీర్తనంబు భజనలు తపముల్ ॥
చేసి తరించినవారల ।
సేవాభాగ్యము మాకు నొసగ రఘువర రమ్ము ॥

Nī śubhacaritā racanamu ।
nī nāma saṅkīrtanambu bhajanalu tapamul ॥
cēsi tarin̄cinavārala ।
sēvābhāgyamu māku nosaga raghuvara ram'mu ॥

Lord Rama, please give me the great boon of serving those who have written your story, sang your praises, or meditated upon you.

భద్రాద్రి నిలయరాఘువ ।
దశరథుని ముద్దుపట్టి ఇనకులతిలకా ॥
తూర్పున రవి ఉదయించెను ।
భక్తజనుల ఆర్తిదీర్ప వేగమె రమ్ము ॥1॥

Bhadrādri nilayarāghava ।
daśarathuni muddupaṭṭi inakulatilakā ॥
tūrpuna ravi udayin̄cenu ।
bhaktajanula ārtidīrpa vēgame ram'mu ॥1॥

Oh, son of Dasaratha! Born into the mighty ikshvaku race, you have graced this world in Bhadrachalam. Please come! It is time to save your devotees.

దుష్ఠుని రావణు జంపగ ।
అవతారము దాల్చుమని దేవతలెల్లరు వేడన్ ॥
భువిపై నరునిగ వెలసిన ।
నారాయణ మమ్ము గావ ధరణికి రమ్ము ॥2॥

Duṣṭhuni rāvaṇu jampaga ।
avatāramu dālcumani dēvatalellaru vēḍan ॥
bhuvipai naruniga velasina ।
nārāyaṇa mam'mu gāva dharaṇiki ram'mu ॥2॥

Narayana! When all the devas and rishis prayed to you to kill Ravana, you came to this earth as Rama. Please listen to our prayers and come once more to this world to save us.

త్రిభువన పోషణకారక ।
తలిదండ్రుల ముద్దుదీర్ప పసిబాలుడవై ॥
బాలలీలల ధన్యులజేస్తివి ।
వటపత్రము వీడి జనుల కావగరమ్ము ॥3॥

Tribhuvana pōṣaṇakāraka।
talidaṇḍrula muddudīrpa pasibāluḍavai ॥
bālalīlala dhan'yulajēstivi ।
vaṭapatramu vīḍi janula kāvagaram'mu॥3॥

Rama you are the one who nurtures this whole world. But you let Kausalya and Dasaratha take care of you as a child and blessed their lives with your childish antics. Oh, vatapatra Sai, leave your pipal leaf on the celestial ocean and come save us.

సంతతికై తపియించెడి ।
జనకుని నాగేటిచాలునందున బుట్టీ ॥
శ్రీపాదము కడిగెడి ఘన ।
భాగ్యమొసగినట్టి తల్లి ప్రభుకృపనిమ్ము ॥4॥

Santatikai tapiyin̄ceḍi ।
janakuni nāgēṭicālunanduna buṭṭī ॥
śrīpādamu kaḍigeḍi ghana ।
bhāgyamosaginaṭṭi talli prabhukr̥panim'mu॥4॥

When king Janaka did not have children and was incredibly sad, you appeared to him at the end of his plough as his daughter. Being your father gave him the absolute honour of washing the lotus feet of Prabhu Rama. Oh Mother! Sita Mahalakshmi, please tell lord Rama to save us.

బ్రహ్మకు వేదములిచ్చియు ।
ఒదిగియుండి వినయశీల ఒజ్జులయొడయున్ ॥
గురువుల తరింపజేస్తివి ।
అజ్ఞానులనుద్ధరింప సరగున రమ్ము ॥5॥

Brahmaku vēdamulicciyu ।
odigiyuṇḍi vinayaśīla ojjulayoḍayun ॥
guruvula tarimpajēstivi ।
ajñānulanud'dharimpa saraguna ram'mu ॥5॥

Rama, you as Mahavishnu have given the vedas (the store of all knowledge) to brahma. Yet to honour sage Vasishta you obediently learnt the knowledge of vedas from him. Give the ultimate knowledge of you, to us ignorants.

దనుజులు యజ్ఞము చెరపగ ।
అనుజుడు లక్ష్మణు వెంటిడి వనముకుజనియున్ ॥
కౌశికయాగముగాచిన ।
మునిజననుత మమ్ము బ్రోవ వేగమె రమ్ము ॥6॥

danujulu yajñamu cerapaga ।
anujuḍu lakṣmaṇu veṇṭiḍi vanamukujaniyun ॥
kauśikayāgamugācina ।
munijananuta mam'mu brōva vēgame ram'mu ॥6॥

When danujas destroyed the yagna (fire worship) of Vishwamitra, you went to the forest with Lakshmana to help. You are always praised by the Rishis'. Please come and save us.

రక్కసి తాటక జంపియు ।
సుబాహును దృంచివైచి శరఘాతమునన్ ॥
ఖలమారీచుని లంకను ।
పడవైచిన వరద మమ్ము కావగ రమ్ము ॥7॥

rakkasi tāṭaka jampiyu ।
subāhunu dr̥n̄civaici śaraghātamunan ॥
khalamārīcuni laṅkanu ।
paḍavaicina varada mam'mu kāvaga ram'mu ॥7॥

Rama, you have killed the asuras Tataka and Subahu. You threw Maricha hundreds of miles away in Lanka with your mighty arrows. Oh saviour, please come to our rescue.

సురపతి వంచనసేయగ ।
కినుకబూని గౌతమముని శాపమునొసగన్ ॥
అహల్యా కాంతను కాచిన ।
పాదధూళి మాకునియ్య రఘుపతి రమ్ము ॥8॥

surapati vañcanasēyaga ।
kinukabūni gautamamuni śāpamunosagan ॥
ahalyā kāntanu kācina ।
pādadhūḷi mākuniyya raghupati ram'mu ॥8॥

The scion of Raghukula, please give us the dust from your lotus feet that has saved Ahalya. She was cursed by sage Gautama after the misdemeanour of Indra.

జనకుని ఆత్రము తీరగ ।
రిపులెల్లరుభీతిచెంద మైథిలిమురియన్ ॥
శివచాపమును ద్రుంచిన ।
సీతాపతి మమ్ముఉద్ధరించగ రమ్ము ॥9॥

janakuni ātramu tīraga ।
ripulellarubhīticenda maithilimuriyan ॥
śivacāpamunu druñcina ।
sītāpati mam'mu'ud'dhariñcaga ram'mu ॥9॥

By the one action of your breaking the bow of lord Shiva, you removed the anxiousness of Janaka about his daughter's marriage, created fear in the hearts of your enemies, and made Sita very happy. Oh Sitapati (husband of Sita) please help us.

కోపావేశముమీరగ ।
వడివడిగా వచ్చినట్టి జామదగ్నునికిన్ ॥
గర్వము ఖర్వము జేసిన ।
రఘునాయక శ్రియదాయక వేగమె రమ్ము ॥10॥

Kōpāvēśamumīraga ।
vaḍivaḍigā vaccinaṭṭi jāmadagnunikin ॥
garvamu kharvamu jēsina ।
raghunāyaka śriyadāyaka vēgame ram'mu ॥10॥

Oh, leader of Raghu family, you broke the pride of sage Parashurama who challenged you. You are the one who gives prosperity. Give us quickly, the richness of your devotion.

పట్టాభిషేకమనినంతనె ।
వరములు కోరెను కైక మంథర మాటలువినియున్ ॥
జనకుని ఆనతి మీరక ।
వనముకేగినట్టి రామ వేగమె రమ్ము ॥11॥

paṭṭābhiṣēkamaninantane ।
varamulu kōrenu kaika manthara māṭaluviniyun ॥
janakuni ānati mīraka ।
vanamukēginaṭṭi rāma vēgame ram'mu ॥11॥

When king Dasaratha announced your coronation, Queen Kaika, under the influence of Mandhara asked for your exile. You went to the forest without questioning your father’s words. Please come fast.

నీడవలె పడతి సీతయు ।
వెనువెంబడి సేవసేయ సౌమిత్రియురాగా ॥
రాగమోహముల చూపక ।
అడవికేగిన అయోధ్యా పురపతి రమ్ము ॥12॥

nīḍavale paḍatisītayu ।
venuvembaḍi sēvasēya saumitriyurāgā ॥
rāgamōhamula cūpaka ।
aḍavikēgina ayōdhyā purapati ram'mu ॥12॥

With Sita following you like a shadow and Laksmana to serve you, you left to the forest with out showing any emotion. Oh, king of Ayodhya! Please come.

తనయునివిడి మనజాలక ।
తనువువీడి దశరథుండు మిమ్ములజేరెన్ ॥
మిమ్ముల కనుగొనజాలని ।
మము కావగ దాశరథీ రయమున రమ్ము ॥13॥

tanayunividi manajālaka ।
tanuvuvīḍi daśarathuṇḍu mim'mulajēren ॥
mim'mula kanugonajālani ।
mamu kāvaga dāśarathī rayamuna ram'mu ॥13॥

Dasaratha could not survive with out you. So, he died and reached you. We can not hope to find you. Oh, son of Dasaratha, please come to us.

భవసాగరతారణ మిము ।
గంగకు నావల దింపె ధన్యుడు గుహుడున్ ॥
ప్రాపంచికతిమిరాలయ ।
పీడితుల తరింపజేయ రాగదె రామా ॥14॥

bhavasāgaratāraṇa mimu ।
gaṅgaku nāvala dimpe dhan'yuḍu guhuḍun ॥
prāpan̄cikatimirālaya ।
pīḍitula tarimpajēya rāgade rāmā ॥14॥

Guha helped you, (you who helps every one cross over) to cross river Ganges. He must be blessed to be able to do so. We are unable to navigate in this world. Please come to help us cross this physical world full of sensual traps.

రిపుదమనుడు భరతుండును ।
మీ పదపంకజములుజేరి పాలింపగవేడన్ ॥
నిర్మోహిగ వనమునకేగిన ॥
ధర్మస్థాపనతత్పర పాలింపగ రమ్ము ॥15॥

ripudamanuḍu bharatuṇḍunu ।
mī padapaṅkajamulujēri pālimpagavēḍan ॥
nirmōhiga vanamunakēgina ॥
dharmasthāpanatatpara pālimpaga ram'mu ॥15॥

When Bharat and Shatrughna requested you to return to Ayodhya, you were not tempted and could not be swayed from the path of righteousness. Oh, establisher of righteousness, please come to rule us.

మిమువీడిపురికేగను ।
పాదుకలకు పట్టముగట్టెద నందిగ్రామముననగా ॥
తమ్ముల ప్రీతితో గాచిన ।
భరతాగ్రజ మమ్ముబ్రోవ వేగమె రమ్ము ॥16॥

mimuvīḍipurikēganu ।
pādukalaku paṭṭamugaṭṭeda nandigrāmamunanagā ॥
tam'mula prītito gācina ।
bharatāgraja mam'mubrōva vēgame ram'mu ॥16॥

Oh, brother of Bharat please save us. You were kind enough to give Bharata your slippers, when he insisted that he would not go back to Ayodhya without you. This enabled him to establish your padukas as royal insignia at Nandigram.

అత్రాగస్త్య సుధీష్ణాదిగ ।
మునివర్యులు వినతిసేయ శరణంబొసగీ ॥
వారల భాధించెడి దనుజుల ।
పరిమార్చిన మునిజననుత గావగ రమ్ము ॥17॥

atrāgastya sudhīṣṇādiga ।
munivaryulu vinatisēya śaraṇambosagī ॥
vārala bhādhin̄ceḍi danujula ।
parimārcina munijananuta gāvaga ram'mu ॥17॥

You heard the petitions of sages like Atri Aghastya and Sudeshna and killed the danujas in the forest. Rama, please listen to our prayers and come.

మునిజనులఆజ్ఞ మీరక ।
తిరిగితివి పదమూడు ఏండ్లు వనములవెంటన్ ॥
తుదకు పంచవటి నిలిచిన ।
దనుజమోచనరామ దయజూడగ రమ్ము ॥18॥

munijanula'ājña mīraka ।
tirigitivi padamūḍu ēṇḍlu vanamulaveṇṭan ॥
tudaku pan̄cavaṭi nilicina ।
danujamōcanarāma dayajūḍaga ram'mu ॥18॥

Obeying the dictates of the sages you roamed around in dandakaranya killing Danujas for 13 years. In the end you settled down in Panchavati. Oh Rama! the killer of Danujas, please come and show us mercy.

మోహనరూపుని మిముగని ।
కామాతుర శూర్పనఖ మిమ్ములగోరన్ ॥
సౌమిత్రి ముకుజెవుల గోసెను ।
విషయలోలత బాప రామ వేగమె రమ్ము ॥19॥

mōhanarūpuni mimugani ।
kāmātura śūrphanakha mim'mulagōran ॥
saumitri mukujevula gōsenu ।
viṣayalōlata bāpa rāma vēgame ram'mu ॥19॥

Seeing your Devine beauty Surpanakha wanted you for herself. Lakshmana cut her nose and ears to teach her a lesson. Rama, please come to remove worldly desires from us.

సోదరి దుర్బోధలుసేయగ ।
ఖలులు ఖరధూషణులు మీపై రణముకు రాగా ॥
రక్కసులెల్లర దునిమిన ।
రాక్షసాంతక పాతకములు బాపగ రమ్ము ॥20॥

sōdari durbōdhalusēyaga ।
khalulu kharadhūṣaṇulu mīpai raṇamuku rāgā ॥
rakkasulellara dunimina ।
rākṣasāntaka pātakamulu bāpaga ram'mu ॥20॥

At Surpanaka's instigation Khara and Dhushana came with armies to fight you. You killed them all. Please come and kill all our sins.

జనస్థానపు సుద్దులువిని ।
కుపితుండై పౌలస్త్యుడు మాయలేడిని పంపెన్ ॥
మోహమాయల పడిమునిగిన ॥
మముగావగ లీలావినోద బిరమున రమ్ము ॥21॥

janasthānapu sudduluvini ।
kupituṇḍai paulastyuḍu māyalēḍini pampen ॥
mōhamāyala paḍimunigina ॥
mamugāvaga līlāvinōda biramuna ram'mu ॥21॥

When Ravana heard news about Janasthana. Assuming you to be a mortal, he sent Maricha disguised as golden deer. We are immersed in desires and Maya. You are beyond all magics, please come fast to help us.

బంగారు లేడివలెనను ।
సీతమ్మ ముద్దుదీర్ప మృగముపెంబడి జనియున్ ॥
మారీచుని పరిమార్చిన ।
మాయామానుషవేష కోర్కె దీర్పగ రమ్ము ॥22॥

baṅgāru lēḍivalenanu ।
sītam'ma muddudīrpa mr̥gamuvembaḍi janiyun ॥
mārīcuni parimārcina ।
māyāmānuṣavēṣa kōrke dīrpaga ram'mu ॥22॥

When Sita requested you to bring the golden deer, you pretended to be a mere mortal and went on to kill the asura. You alone know the rationale of your actions. Please come to give us what we desire.

రక్కసు మాయలు విని ।
ఒంటిగ తానుండి తల్లి సౌమిత్రిని పంపెన్ ॥
నీవుగాక దిక్కింక్కెవ్వరు ।
సీతాపతి మమ్ము గావ వేగమె రమ్ము ॥23॥

rakkasu māyalu vini ।
oṇṭiga tānuṇḍi talli saumitrini pampen ॥
nīvugāka dikkiṅkkevvaru ।
sītāpati mam'mu gāva vēgame ram'mu ॥23॥

When Sita heard Maricha shouting for help in your voice, she sent Lakshmana to help you. There is no one but you to help. Please come quickly to help.

కపట యోగిగ వచ్చి ।
జానకిని హరించె దుష్టాత్ముడా రావణుండు ॥
కావు కావుమను మమ్ముల ।
రక్షింపగ సీతాపతి రయమున రమ్ము ॥24॥

kapaṭa yōgiga vacci ।
jānakini harin̄ce duṣṭātmuḍā rāvaṇuṇḍu ॥
kāvu kāvumanu mam'mula ।
rakṣimpaga sītāpati rayamuna ram'mu ॥24॥

Ravana came disguised as a hermit and stole Sita away. Help! Help! The husband of Sita! Please come fast and save.

సీతమ్మను కాపాడగ ।
ఎదిరించిన జటాయువున్ నఱికె రాక్షసరాజు ॥
మోక్షము నిచ్చెద నీకని ।
గృధరాజుగాచిన భక్తసులభ కరుణతో రమ్ము ॥25॥

sītam'manu kāpāḍaga ।
edirin̄cina jaṭāyuvun naṟike rākṣasarāju ॥
mōkṣamu niccedanīkani ।
gr̥dharājugācina bhaktasulabha karuṇato ram'mu ॥25॥

Jatayu the king of kites tried to save Sita and was struck down by Ravana. Seeing his devotion you promised him salvation. (Can a mere man give salvation to another? You did so, as you are The Almighty) You are indeed easily won over by devotion. Please come to us with kindness.

సన్వర్తనమును నరపగ ।
చేస్తివి పౌలస్త్యునికి బోధలెన్నొ అశోకవనినన్ ॥
మాలోని కుమతిని బాపగ ।
ఓ తల్లీ మాయొద్దనుండ కరుణతొ రమ్ము ॥26॥

sanvartanamunu narapaga ।
cēstivi paulastyuniki bhōdhalenno aśōkavaninan ॥
mālōni kumatini bāpaga ।
ō tallī māyoddanuṇḍa karuṇato ram'mu ॥26॥

Oh! Mother Janaki! You wanted to reform Ravana to save him (you are mother of this whole universe and Ravana, though evil is also your child). You gave him advice everyday in Asokavanam. Otherwise, is it possible for any one to capture you. Mother, please come stay with us as well and reform us.

సీతమ్మజాడగానక ।
వెతికితివి శ్రీవక్ష వనములన్నింటిని నీవు ॥
బ్రంహ్మాండము నిండిన నిను ।
కనజాలని మమ్ము గావ శ్రీపతి రమ్ము ॥27॥

sītam'majāḍagānaka ।
vetikitivi śrīvakṣa vanamulanniṇṭini nīvu ॥
branhmāṇḍamu niṇḍina ninu ।
kanajālani mam'mu gāva śrīpati ram'mu ॥27॥

It is indeed a Leela of yours that you searched for Sita, for she lives in your heart (the abode of Mahalakshmi is the heart of Mahavishnu). But even though you are ubiquitous we are unable to find you. Please be found by us.

మిము పట్టి రెట్టలు తెగిపడ ।
స్పర్శా ఫలమున కబందుండు ముక్తిని పొందె ॥
మీ పదములు విడజాలము ।
ప్రేమతో మము బ్రోవ జగద్రక్షక రమ్ము ॥28॥

mimu paṭṭi reṭṭalu tegipaḍa ।
sparśā phalamuna kabanduṇḍu muktini pondē ॥
mī padamulu viḍajālamu ।
prēmato mamu brōva jagadrakṣaka ram'mu ॥28॥

Touching you is attaining salvation. That is why Kabanda who caught you in his arms and was killed by you, attained moksha. Rama, we will not let go of your feet until you shower us with your love.

కన్నీటి ధారలు కారగ ।
పదములపడి సేదతీర్చి శబరి నదియై మనియెన్ ॥
నీ సేవాభాగ్యమునిడి ।
మము ధన్యులజేయ రావె కరుణాసాంద్రా ॥29॥

kannīti dhāralu kāraga ।
padamulapaḍi sēdatīrci śabari nadiyai maniyen ॥
nī sēvābhāgyamuniḍi ।
mamu dhan'yulajēya rāve karuṇāsāndrā ॥29॥

Sabari offered you hospitality and fell on your lotus feet with tears of love in her eyes. She turned into river Sabari to offer solace to the human race. Such is your kindness. Please offer us the boon of your servitude.

రవిసుతుతో మైత్రిజేయుము ।
సుదతి జాడ అరియుదువని శబరి మర్మము తెలుపన్ ॥
ఋష్యమూకమును జేరిన ॥
రఘునందన రక్షింపగ రయమున రమ్ము ॥30॥

ravisututō maitrijēyumu ।
sudati jāḍa ariyuduvani śabari marmamu telupan ॥
r̥ṣyamūkamunu jērina ।
raghunandana rakṣimpaga rayamuna ram'mu ॥30॥

Oh, son of Raghukul , Sabari told you to make Sugreeva your friend and know Sita's location from him. So, you went to the Rushyamuka hill. Please come fast to save us.

జగన్నాథుని ఎరుగజాలక ।
ప్రశ్నించగ వచ్చి హనుమ నిజబంటుగ మారెన్ ॥
మీ మహిమల నెన్నజాలము ॥
నిజ దాసుల మమ్ము జేయ రాఘువ రమ్ము ॥31॥

jagannāthuni erugajālaka ।
praśnin̄caga vacci hanuma nijabaṇṭuga māren ॥
mī mahimala nennajālamu ।
nija dāsula mam'mu jēya rāghava ram'mu ॥31॥

When you reached the hill Rushyamuka, Hanuman did not recognise you as the ruler of all worlds. He came to question you. Standing in your presence gave him the ultimate knowledge. He became your true disciple. We are not capable of knowing your greatness. Rama, kindly turn us into your true devotees.

కరుణా సాగర రామా ।
శంక తీర సాలలను గూల్చి సుగ్రీవునకున్ ॥
రామసఖుడను ఘనకీర్తి నిస్తివి ।
భక్తసులభ మా ఎదనిండగ వేగమె రమ్ము ॥32॥

karuṇā sāgara rāmā ।
śaṅka tīra sālalanu gūlci sugrīvunakun ॥
rāmasakhuḍanu ghanakīrti nistivi ।
bhaktasulabha mā edaniṇḍaga vēgame ram'mu ॥32॥

To clear the doubts of Sugreeva, you exerted yourself to cut the seven sala trees and gave him the honour of being called your friend. You are kindness personified. Please fill our hearts with your love.

పశుబలమున పాపమెంచక ।
పరనారి చెరపట్టినట్టి మృగతుల్యున్ వాలిన్ ॥
పొంచి శర ఘాతమున ద్రుంచిన ।
ధర్మస్థాపక సన్మతి మాకునివ్వగ రమ్ము ॥33॥

paśubalamuna pāpamen̄caka ।
paranāri cerapaṭṭinaṭṭi mr̥gatulyun vālin ॥
pon̄ci śara ghātamuna drun̄cina ।
dharmasthāpaka sanmati mākunivvaga ram'mu ॥33॥

To establish that a person who abducts and violates a woman is an animal, you hunted Vali from behind a tree. You are the establisher of justice in this world. Please come and grant us the right conduct.

సీతమ్మజాడ వెతకగ ।
నలుదిశలకు కపివర్యుల సేనలు కదలన్ ॥
హనుమకు మోదురమిచ్చిన ।
సీతాపతి మాకు గురుతు తెలియగ రమ్ము ॥34॥

sītam'majāḍa vetakaga ।
naludiśalaku kapivaryula sēnalu kadalan ॥
hanumaku mōduramiccina ।
sītāpati māku gurutu teliyaga ram'mu ॥34॥,

When the army of vanaras started their search for Mother Sita, you gave Hanuman your ring as mark of identity for Sita. Oh lord of Sita, please come and help us to realise you.

లంకజాడను తెల్పి కపిసేన నిస్పృహ
నీ సంకల్పమున సంపాతి పారద్రోలె ॥
పదసన్నిధిని చేర నడిపింపగా మమ్ము
రఘువీర వేవేగ చేరరమ్ము ॥35॥

laṅkajāḍanu telpi kapisēna nispruha
nī saṅkalpamuna sampāti pāradrōle ॥
padasannidhini cēra naḍipimpagā mam'mu
raghuvīra vēvēga cēraram'mu ॥35॥

As you willed it, Sampathi told the vanaras Mother Sita's location. This destroyed their despair and gave them new hope. Oh Raghuveera, please come and guide us to your presence.

తన బలిమి నెరుగని హనుమకు ।
స్ఫూర్తినిస్తివి రామ సంద్రమెగిరి దాటుటకున్ ॥
భవసాగరమును దాటగ ।
జ్ఞానామృతమివ్వ రామ కరుణతొ రమ్ము ॥36॥

tana balimi nerugani hanumaku ।
spūrtinistivi rāma sandramegiri dāṭuṭakun ॥
bhavasāgaramunu dāṭaga ।
jñānāmr̥tamivva rāma karuṇato ram'mu ॥36॥

Rama, you inspired Hanuman (who had no idea of his own strength) to cross the ocean. Please come and kindly give us the knowledge, to cross this ocean of worldliness.

నీనామ జపము చేయుచు ।
సింహిణిని జీల్చి హనుమ లంఖిణి గెలిచెన్ ॥
నీ నామ ధ్యాన భాగ్యము ।
మాబోంట్లకు కలుగ రామ మాయొద్దకు రమ్ము ॥37॥

nīnāma japamu cēyucu ।
sinhiṇini jīlci hanuma laṅkhiṇi gelicen ॥
nī nāma dhyāna bhāgyamu ।
mābōṇṭlaku kaluga rāma māyoddaku ram'mu ॥37॥

By singing your name Hanuman could kill Simhini and defeat Lankhini . Please come and give us the boon of chanting your name.

అశోకవని తల్లిని గని ।
ముద్రికనిడి స్వాంత పరచి వనమును చెరచీ ॥
దనుజుల, అక్షయు చంపిన
హనుమత్పతి మమ్ము శాంతపర్చగ రమ్ము ॥38॥

aśōkavani tallini gani ।
mudrikaniḍi svānta paraci vanamunu ceracī ॥
danujula, akṣayu campina ।
hanumatpati mam'mu śāntaparcaga ram'mu ॥38॥

Anjaneya saw Mother Sita in Asokavanam. He consoled her by giving her your ring. He went on to kill many danujas and their prince Akshaya. Oh lord of Hanuman please come to give us peace.

బ్రహ్మాస్త్రము నెదిరించక ।
రావణసభలోన నలిచి సథ్భోధలుజేసి ॥
రామనామ మహిమ చాటిన ।
అంజనసుతు మాకు భక్తి నెరపగనంపు ॥39॥

brahmāstramu nedirin̄caka ।
rāvaṇasabhalōna nalici sathbhōdhalujēsi ॥
rāmanāma mahima cāṭina ।
an̄janasutu māku bhakti nerapaganampu ॥39॥

Rama, please send Hanuman to teach us Bhakti like he taught in Ravana's court, the greatness of Ramanama. He bravely bowed down to the Brahmastra to do so.

హితవు చెప్పిన వినక ।
కపితోకనంటించ రావణుని లంక పాపాగ్ని మండె ॥
ఋజువర్తనము నేర్పి ।
పాపంబు దహియింప శ్రీరామ మాకడకు హనుమనంపు ॥40॥

hitavu ceppina vinaka ।
kapitōkanaṇṭin̄ca rāvaṇuni laṅka pāpāgni maṇḍe ॥
r̥juvartanamu nērpi ।
pāpambu dahiyimpa śrīrāma mākaḍaku hanumanampu
॥40॥

Not listening to advice, Ravana lit the tail of Hanuman and Lanka burnt down to ashes in the fires of his sins. Srirama, please send Anjaneya to teach us the path of righteousness and burn our sins.

హనుమయొసగినట్టి చూడామణినిగాంచి ।
జనని హితవు రావణుడు వినకుండుటెరిగి ॥
యుద్ధమ్ము ఇక నిశ్చయ్యంబని పలుకు ।
శ్రీరామహృద్వాసిని మమ్ముగావ రమ్ము ॥41॥

Hanumayosaginaṭṭi cūḍāmaṇinigān̄ci ।
janani hitavu rāvaṇuḍu vinakuṇḍuṭerigi ॥
yud'dham'mu ika niścayyambani paluku ।
śrīrāmahr̥dvāsini mam'mugāva ram'mu ॥41॥

When you saw the Chudamani that Hanuman gave, you realised that Sita's attempts at reforming Ravana were not successful. You then decided that war was inevitable. Oh Rama, in whose heart Sita who announced the war lives, please come to save us.

అనుజుని హితవాలించక ।
భంగపరచి రావణుండు వైదొలగగనంపెన్ ॥
ధర్మముదప్పని విభీషణు ।
సన్మార్గము మాకు నెరపనంపుము రామా ॥42॥

anujuni hitavālin̄caka ।
bhaṅgaparaci rāvaṇuṇḍu vaidolagaganampen ॥
dharmamudappani vibhīṣaṇu ।
sanmārgamu māku nerapanampumu rāmā ॥42॥

Ravana cast off Vibheeshana when he adviced him to change his ways. Rama, please send the righteous Vibheeshana to us, to teach us good conduct.

నీ పద సన్నిధి చేరిన ।
విభీషణుడు లంకకు అధిపతి ఆయెన్ ॥
వైరి తమ్ముని దయ గాచిన ।
శరణాగతత్రాణ మమ్ము బ్రోవగ రమ్ము ॥43॥

nī pada sannidhi cērina ।
vibhīṣaṇuḍu laṅkaku athipati āyen ॥
vairi tam'muni daya gācina ।
śaraṇāgatatrāṇa mam'mu brōvaga ram'mu ॥43॥

By coming to you for shelter, Vibheeshana became the ruler of Lanka. You are so kind that you granted refuge to the brother of your enemy. You are known to give shelter to anyone who asks. We too seek refuge, please come and grant us this boon.

నీ వలుక బూనినంతనె ।
సాగరము దోసిలొగ్గె రాళ్ళు నీటిపై తేలెన్ ॥
మాపైన కినుకబూనక ।
భవసాగరము దాట రామ వారధి నిమ్ము ॥44॥

nī valuka būninantane ।
sāgaramu dōsilogge rāḷḷu nīṭipai tēlen ॥
māpaina kinukabūnaka ।
bhavasāgaramu dāṭa rāma vāradhi nim'mu ॥44॥

Rama, when you got angry, the lord of the ocean bowed to you and rocks floated on water forming a bridge. Please provide us with a bridge, to cross the ocean of worldliness and reach you.

శివభక్తాగ్రేసరుడని గని ।
మరియొక అవకాశమీయ అంగదునంపితివీవు ॥
కరుణను పాపుల మమ్ముల ।
సరిగావగ నీదు భక్తి నొసగగ రమ్ము ॥45॥

śivabhaktāgrēsaruḍani gani ।
mariyoka avakāśamīya aṅgadunampitivīvu ॥
karuṇanu pāpulamam'mula ।
sarigāvaga nīdu bhakti nosagaga ram'mu ॥45॥

To give another opportunity to reform, you have sent Angada to Ravana the worshiper of Shiva. Out of kindness of your heart, give us the gift of devotion to you. This will help us overcome our sins.

తన తప్పిదంబని ఒప్పని ।
రావణుగని తన్నెనతని సుగ్రీవుండూ ॥
అజ్ఞానమున తప్పిదంబులెరుగని ।
మా బోంట్లకు బుద్ధిజెప్ప రఘుపతి రమ్ము ॥46॥

tana tappidambani oppani ।
rāvaṇugani tannenatani sugrīvuṇḍu ॥
ajñānamuna tappidambulerugani ।
mā bōṇṭlaku bud'dhijeppa raghupati ram'mu ॥46॥

Overcome with anger, Sugreeva kicked Ravana who refused to accept his mistake. We are imbeciles unable to know our mistakes. So please come and teach us to correct our misdemeanours.

అధర్ముడగు రాజును వీడక ।
అసువులుబాసిరి రణమున దానవ వీరుల్ ॥
ధర్మము వీడక నడువగ ।
శక్తినొసగగ రమ్ము రాక్షసాంతక రామా ॥47॥

adharmuḍagu rājunu vīḍaka ।
asuvulubāsiri raṇamuna dānava vīrul ॥
dharmamu vīḍaka naḍuvaga ।
śaktinosagaga ram'mu rākṣasāntaka rāmā ॥47॥

Staying with a king (Ravana) who had strayed from the path of righteousness, all the asura soldiers died. Oh Rama, give us strength not to stray from the path of righteousness (dharma).

రావణు శరమున డస్సిన ।
లక్ష్మణు రక్షింప హనుమ సంజీవిని తేగా ॥
బ్రహ్మపదము వరముగనిస్తివి ।
వ్యామోహము ప్రశమింప మాకు నామౌషధమిమ్ము ॥48॥

rāvaṇu śaramuna ḍas'sina ।
lakṣmaṇu rakṣimpa hanuma sañjīvini tēgā ॥
brahmapadamu varamuganistivi ।
vyāmōhamu praśamimpa māku nāmauṣadhamim'mu
॥48॥

When Lakshmana fell unconscious fighting Ravana, Hanuman got him the medicine Sanjeevini and saved his life. For this you gave Hanuman the boon to be the next Brahma. Please give us the medicine that is your name, to cure us of Worldly desires.

మేఘనాథుడు నాగాస్త్రమేయగ ।
విడిపించెనట ఫణిశయన గరుడుడు మిమ్ము ॥
మీ లీలలలెన్నగ తరమా ।
భవబంధముక్తులఁజేయ పక్షివాహన రమ్ము ॥49॥

mēghanāthuḍu nāgāstramēyaga ।
viḍipin̄cenaṭa phaṇiśayana garuḍuḍu mim'mu ॥
mī līlalalennaga taramā ।
bhavabandhamuktulam̐jēya pakṣivāhana ram'mu ॥49॥

Rama! You sleep on Adiseshu and fly around on Garuda. Yet when Meghanatha shot the nagasthra, you had to be saved by Garuda. It is your kindness to grant honour to those you serve you and your actions are beyond our understanding. Please come and free us from the bondage of worldliness.

అధర్మముకు జయముకోరుచు ।
ఘననాధుడు నిఖుంబిళ యజ్ఞముచేయగ వానిన్ ॥
యమపురికి సాగనంపిన ।
లక్ష్మణాగ్రజ ముక్తినొసగ మాయొద్దకురమ్ము ॥50॥

adharmamuku jayamukōrucu ।
ghananādhuḍu nikhumbiḷa yajñamucēyaga vānin ॥
yamapuriki sāganampina ।
lakṣmaṇāgraja muktinosaga māyoddakuram'mu ॥50॥

You inspired Lakshmana to kill meghanada, who was performing yagna to attain victory for injustice. Oh brother of Lakshmana, come and give us salvation.

మహాకాయుడు కుంభకర్ణుడు ।
కపిసేనల యుద్ధమందు వరుసగ ద్రుంచన్ ॥
శస్త్రాస్త్రముల వానిని గూల్చిన ।
కోదండరామ మమ్ముబ్రోవ వేగమె రమ్ము ॥51॥

mahākāyuḍu kumbhakarṇuḍu ।
kapisēnala yudhdhamandu varusaga dr̥n̄can ॥
śastrāstramula vānini gūlcina ।
kōdaṇḍarāma mam'mubrōva vēgame ram'mu ॥51॥

Kodanda Rama! When Kumbhakarna with his huge body was killing the vanara army in large numbers, you killed him with your powerful arrows and saved the vanaras. Please come fast to save us too.

దర్పమున రణముసేసియు ।
బలమును కోల్పోయినట్టి పదితలలవానిన్ ॥
నేడుపోయి రేపు రమ్మను ।
రాక్షస గర్వాపహారి గావగ రమ్ము ॥52॥

darpamuna raṇamusēsiyu ।
balamunu kōlpōyinatti paditalalavānin ॥
nēḍupōyi rēpu ram'manu ।
rākṣasa garvāpahāri gāvaga ram'mu ॥52॥

When Ravana in all his arrogance fought you and lost all powers, you gave him a second chance to think about what he was doing. Oh destroyer of arrogance, come save us.

నీవొసగిన శక్తి చూపుచు ।
నీతోడనె పోరుసల్పె జ్ఞానహీనత ఖలుడున్ ॥
బ్రహ్మాస్త్రమునాతని జంపియు ।
ముక్తినొసగిన మోక్షదాత కడతేర్పగ రమ్ము ॥53॥

nīvosagina śakti cūpucu ।
nītōḍane pōrusalpe jñānahīnata khaluḍun ॥
brahmāstramunātani jampiyu ।
muktinosagina mōkṣadāta kaḍatērpaga ram'mu ॥53॥

Rama, you are the one who gives us everything we possess. But Ravana in his ignorance tried to use the might you gave against you. You killed him using Brahmasthra and gave him moksha. Please come and end all miseries.

తన తప్పిదమ్మెరిగి శరణంబువేడిన ।
ఇస్తునంటివి వరద సాకేతనగరంబు ॥
తామసంబునొదలక సమసిపోయెనాతండు ।
నిన్నుశరణను బుద్ధి మాకొసగు రామా ॥54॥

tanatappidam'merigi śaraṇambuvēḍina ।
istunaṇṭivi varada sākētanagarambu ॥
tāmasambunodalaka samasipōyenātaṇḍu ।
ninnuśaraṇanu bud'dhi mākosagu rāmā ॥54॥

Rama! You were kind enough to tell Ravana, that if he repents you would spare his life and give him Ayodhya (since you promised Lanka to Vibheeshana). Because of his arrogance Ravana fought you and died. Please grant us the wisdom to ask for your protection.

ఎవ్వారలను బ్రోవ ।
ఎటుకేగతలతువో అవ్వారికడకీవు ఏగుమనుచు ॥
సీతమ్మతో పలుకు మాతండ్రి ।
రామయ్య మము బ్రోవ మాకడకు అమ్మనంపు ॥55॥

evvāralanu brōva ।
eṭukēgatalatuvō avvārikaḍakīvu ēgumanucu ॥
sītam'matō paluku mātaṇḍri ।
rāmayya mamu brōva mākaḍaku am'manampu ॥55॥

Rama! After freeing Sita, you asked her to go to whom ever she wished. (to bless them. Why else?). Please tell mother to come save us.

అభీష్ఠమరయక స్త్రీ మేను స్ప్రుసియింప ।
దోసమ్ము పాపంబు తరుణులఁనంటదనుట ॥
ధరలోన స్థాపింప అగ్గిదూకిన ।
తల్లి కరుణజూడను మమ్ము వేగ రమ్ము ॥56॥

abhīṣṭhamarayaka strī mēnu sprusiyimpa ।
dōsam'mu pāpambu taruṇulamँnaṇṭadanuṭa ॥
dharalōna sthāpimpa aggidūkina ।
talli karuṇajūḍanu mam'mu vēga ram'mu ॥56॥

Oh Mother Janaki! You jumped into the holy fire to establish to the world, that a woman violated with out her consent is not blamed (otherwise why would you, Mahalakshmi have to prove anything). Mother, please shower us with your kindness.

సౌవర్ణ పుష్పకమందున ।
భార్యానుజుల తోడ సకల పరివారముతోడన్ ॥
అయోధ్యాపురికేగిన ।
త్రిలోక రక్షక జగముల కావ రమ్ము ॥57॥

sauvarṇa puṣpakamanduna ।
bhāryānujula tōḍa sakala parivāramutōḍan ॥
ayōdhyāpurikēgina ।
trilōka rakṣaka jagamula kāva ram'mu ॥57॥

Oh saviour of the three worlds, who returned to Ayodhya with wife brother and entourage in the golden Pushpaka, please come and save the worlds.

రిపుదమనుడు ఛత్రముపట్టగ ।
అనుజుల్ చామరల్వీయ మారుతి సేవలుసాయన్ ॥
రత్న పీఠమున సీతతో ।
కొలువుతీరిన రామ మమ్ము ఏల రమ్ము ॥58॥

ripudamanuḍu chatramupaṭṭaga ।
anujul cāmaralvīya māruti sēvalusāyan ॥
ratna pīṭhamuna sītato ।
koluvutīrina rāma mam'mu ēla ram'mu ॥58॥

Rama as you sat on the gem studded throne with Sita Shatrughna held the umbrella over you, Hanuman sat at your lotus feet pressing your legs, Bharata and Lakshmana stood on either side with fans to serve you. As you held court then, come rule over us now.

దేవదుంధువులు మ్రోగ ।
జయమని అమరులెల్ల వందిగణమైపలుకన్ ॥
దివినుండి పూలవానకురియగ ।
కొలువైన పట్టాభిరామ దయనేలగ రమ్ము ॥59॥

dēvadundhuvulu mrōga ।
jayamani amarulella vandigaṇamaipalukan ॥
divinuṇḍi pūlavānakuriyaga ।
koluvaina paṭṭābhirāma dayanēlaga ram'mu ॥59॥

Rama, please come and rule us with kindness. At your coronation the celestial trumpets were played, the Amaras sang your praises, and all celestial beings rained flowers on you, as you held court.

సకల తీర్థ జలముల మిము ।
అభికరింప వషిష్ఠాది మునిముఖ వర్యుల్ ॥
విభీషణసుగ్రీవులు కొల్వగ ।
సభ తీర్చిన భువనపాల కావగ రమ్ము ॥60॥

sakala tīrtha jalamula mimu ।
abhikarimpa vaṣiṣṭhādi munimukha varyul ॥
vibhīṣaṇasugrīvulu kolvaga ।
sabha tīrcina bhuvanapāla kāvaga ram'mu ॥60॥

Rama! You have graced the throne of Ayodgya, while sages like Vashista poured holy waters over you and your devotees like sugreeva and vibheeshana served you. Oh ruler of the whole world, come save us.

వాగ్దేవి వీణను మీటగ ।
నారద తుంబురులు దివ్య గానముజేయన్ ॥
అమరాంగనలు ఆడగ ।
కొలువైతివి రఘునాయక పాలింపగ రమ్ము ॥61॥

vāgdēvi vīṇanu mīṭaga ।
nārada tumburulu divya gānamujēyan ॥
amarāṅganalu āḍaga ।
koluvaitivi raghunāyaka pālimpaga ram'mu ॥61॥

Goddess Sarawathi was playing veena, Narada and Tumbura were singing and apsaras were dancing as you convened your court at coronation. Oh Rama! Come and rule over us.

పట్టాభిషిక్తుని మిముగని ।
ధన్యులైరి దేవతలు కపులు పురవాసులెల్లరున్ ॥
మీ దర్శన భాగ్యము కల్గగ ॥
పరివారముతోడ రామ మాయొద్దకు రమ్ము ॥62॥

paṭṭābhiṣiktuni mimugani ।
dhan'yulairi dēvatalu kapulu puravāsulellarun ॥
mī darśana bhāgyamu kalgaga ।
parivāramutōḍa rāma māyoddaku ram'mu ॥62॥

The devatas vanaras and people of ayodhya were all blessed to see your coronation. please come to us with full entourage and make us the most fortunate of people, with your darshan.

ధర్మస్థాపనచేసి ।
రాజ్యపాలన లవకుశలకొసగి
విభవరూపము వీడి వైకుంఠపురినేలు ।
వర పరంధామ నీ భక్తి వరమునిమ్ము ॥63॥

Dharmasthāpanacēsi ।
rājyapālana lavakuśalakosagi
vibhavarūpamu vīḍi vaikuṇṭhapurinēlu ।
vara parandhāma nī bhakti varamunim'mu ॥63॥

After etablishing justice for all and making your sons the rulers of Ayodya, you left the human form and went back to Vaikuntha. Oh Rama, grant us the boon of your devotion.

చిరుతప్రాయమునుండియు ।
నమ్మితి నిను కోదండరామ అన్యమెరుగను నేను ॥
నాదు తనయులను కావుము ।
విడువను శ్రీపతిపుర రామ నీదు పదకమలములన్ ॥64॥

cirutaprāyamunuṇḍiyu ।
nam'miti ninu kōdaṇḍarāma an'yameruganu nēnu ॥
nādu tanayulanu kāvumu ।
viḍuvanu śrīpatipura rāma nīdu padakamalamulan ॥64॥

Tirupathi Kodanda Rama! From child hood I have devoted myself to none other than you. I will not leave your lotus feet till you promise to take care of my sons.

ఒసగితివి దర్శన భాగ్యము ।
భద్రగిరివాస వైకుంఠ ద్వారమునందున్ ॥
తరియుంచెను నాదు జన్మము ।
నా తనయులగూడ నీవె కావవలయును రామా ॥65॥

osagitivi darśana bhāgyamu ।
bhadragirivāsa vaikuṇṭha dvāramunandun ॥
tariyun̄cenu nādu janmamu ।
nā tanayulagūḍa nīve kāvavalayunu rāmā ॥65॥

Oh Bhadradrirama! you have blessed me by giving your darhan on the vaikuntha ekadasi day. I entrust the care of my sons to you. Please look after them.

జన్మ స్థానమున నిలువగ ।
పులకించెను మేను రామలాల మీ యునికిన్ ॥
శరణంటిని మీ పదములపడి ।
తనయుల కావుటమీకిక తప్పదు రామా ॥66॥

janma sthānamuna niluvaga ।
pulakin̄cenu mēnu rāmalāla mī yunikin ॥
śaraṇaṇṭini mī padamulapaḍi ।
tanayula kāvuṭamīkika tappadu rāmā ॥66॥

Ramlala! I was mesmerised when I stood in your presence in Ramjanmbhoomi. I beg you not to say no to blessing my sons.

ఏకశిలపురమున వెలసియు ।
ముక్తినొసగితివీవు భాగవతోత్తములకున్ ॥
నీ దర్శనభాగ్యము నాకును ।
నీయండ నాతనయులకును ఒసగుము రామా ॥67॥

ēkaśilapuramuna velasiyu ।
muktinosagitivīvu bhāgavatōttamulakun ॥
nī darśanabhāgyamu nākunu ।
nīyaṇḍa nātanayulakunu osagumu rāmā ॥67॥

Oh Rama of Ontimetta! You have given salvation to many a devotee. Please grant me, your Darshan and the boon of your kindness to my sons.

పరివారమెల్ల కొల్వగ ।
వెలసితివి కుంభకోణమందు జగదభిరామా ॥
జపించెద విడువక నామము ।
నా పరివారమునుగావుము పావననామా ॥68॥

parivāramella kolvaga ।
velasitivi kumbhakōṇamandu jagadabhirāmā ॥
japin̄ceda viḍuvaka nāmamu ।
nā parivāramunugāvumu pāvananāmā ॥68॥

Rama! At kumbhakonam you manifested with all the family serving you. I will aways meditate your name, please take care of my family.

చరమ శ్లోకములు

Charama Slokamulu

సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే |
అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్ వ్రతం మమ ||

sakṛdeva prapannāya tavāsmīti ca yācate |
abhayaṃ sarvabhūtebhyo dadāmyetad vrataṃ mama

If a person surrenders to me even once and asks for my help by saying "I am yours," I will protect them from all beings. This is my vow.

మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన |
దోషో యద్యపి తస్య స్యాత్ సతామేతదగర్హితమ్ ||

mitrabhāvena saṃprāptaṃ na tyajeyaṃ kathañcana |
doṣo yadyapi tasya syāt satāmetadagarhitam ||

I will never abandon someone who comes to me as a friend. Even if they have faults, good people consider it right to accept them.

పాపానాం వా శుభానాం వా వధార్హాణాం ప్లవఙ్గమ |
కార్యం కరుణమార్యేణ న కశ్చిన్నాపరాధ్యతి ||

pāpānāṃ vā śubhānāṃ vā vadhārhāṇāṃ plavaṅgama
kāryaṃ karuṇamāryeṇa na kaścinnāparādhyati ||

O Hanuman, whether people are good or bad, or even if they deserve death, a noble person should still show them compassion. There is no one in this world who does not make mistakes.

యదక్షర పదభ్రష్టం మాత్రాహీనం తు యద్భవేత్ |
తత్సర్వం క్షమ్యతాం దేవ నారాయణ నమోస్తుతే ||

yadakṣara padabhraṣṭaṃ mātrāhīnaṃ tu yadbhavet |
tat sarvaṃ kṣamyatāṃ deva nārāyaṇa namostu te ||

O Lord Narayana, please forgive any mistakes I have made in pronouncing letters, words, or syllables. I bow to you.